manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 169 | శుక్రవారం | 29.11.2024



## ప్రజల ఆయుష్షు పెంచాలి

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి
- ఘనంగా ఆయుష్మాన్ హాస్పిటల్ ప్రారంభం

మనుషులకు బ్రహ్మ ప్రాణం పోస్తే ఆ ప్రాణాన్ని రక్షించేది వైద్యుడు మాత్రమేనని, అలాంటి వైద్యరంగాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎంచుకుని పది మంది ప్రాణాలు కాపాడేందుకు ముందుకు వచ్చిన కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, హాస్పిటల్ ఎండీ లయన్ జైన రమేశ్ అభినందనీయులని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సూర్యాపేట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ హాస్పిటల్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు.

- వివరాలు 2లో..



### హరీశ్‌రావు, కేటీఆర్‌పై కడియం ఫైర్

4 లో

మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌కు పిచ్చికుక్క కరిచినట్ట అందుకు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారంటూ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్ అయ్యారు. గురువారం జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి కడియం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. - మన చౌరాస్తా, జనగామ



### విద్యార్థులతో బంతి భోజనం..

3 లో

పాలకుర్తి కేజీవిబీని కలెక్టర్ రిజ్వాన్ బాషా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూకి సరిపడా వంట సామాను ఉందా లేదా అని చెక్ చేయడంతో పాటు వంట చేసే గదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. - మన చౌరాస్తా, పాలకుర్తి

General News



ఆయుష్మాన్ హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



హాస్పిటల్ లోపలి విభాగాలను ప్రారంభిస్తున్న శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్

# ప్రజల ఆయుష్షు పెంచాలి

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి
- ఘనంగా ఆయుష్మాన్ హాస్పిటల్ ప్రారంభం

**జనగామ, మన చౌరాస్తా :**


మనుషులకు బ్రహ్మ ప్రాణం పోస్తే ఆ ప్రాణాన్ని రక్షించేది వైద్యుడు మాత్రమేనని, అలాంటి వైద్యరంగాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎంచుకుని పది మంది ప్రాణాలు కాపాడేందుకు ముందుకు వచ్చిన కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, హాస్పిటల్ ఎండీ లయన్ జైన రమేశ్‌ను జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అభినందించారు. జనగామ జిల్లా కేంద్రంలో సూర్యాపేట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే పల్లా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయుష్మాన్ హాస్పిటల్ సేవలు నిష్పక్షపాతంగా ఉండాలని, రోగుల రోగనిర్ధారణ సరిగ్గా చేసి వారికి నాణ్యమైన ట్రీట్మెంట్ అందజేసి వారి ఆయుష్షు పెంచాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పల్లాను హాస్పిటల్ యాజమాన్యం శాలువాతో సన్మానించారు. అలాగే శాసన మండలి చైర్మన్ ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ఆస్పత్రిలోని వివిధ విభాగాలను ప్రారంభించారు. జనగామ జిల్లా కేంద్రంలో కార్పొరేట్ తరహాలో అత్యాధునిక సదుపాయాలతో హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. ప్రజలకు అందుబాటు ధరలో మెరుగైన వైద్య సేవలు అందించాలని, హాస్పిటల్‌కు మంచి పేరు ప్రఖ్యాతలు రావాలని వారు ఆకాంక్షించారు. అనంతరం కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జైన రమేష్ మాట్లాడుతూ జనగామ జిల్లా ప్రాంత ప్రజలకు నాణ్యతమైన సేవలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున, ఆయుష్మాన్ హాస్పిటల్ యాజమాన్యం, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.











Local News




# మూఢనమ్మకాలను విడనాడాలి

- ప్రతీ విషయం వెనుక సైన్స్‌ఉంటుంది
- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు చెకుముఖి పోటీలు ఎంతో దోహద పడతాయని కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏకాశిల బీఈడీ కాలేజీలో నిర్వహించిన చెకుముఖి జిల్లా స్థాయి పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడేదాన్నే సైన్స్ అంటరన్నారు. ప్రతీ విషయం వెనుక సైన్స్ ఉందని, ఎలాంటి మూఢనమ్మకం లేదని గుర్తించాలన్నారు. విద్యార్థులు కుడా తరగతి గదిలో వినే పాఠాలను బయట ప్రాక్టికల్ గా చేయడం అలవాటు చేస్తే ఎన్నో కొత్త విషయాలు ఆవిష్కరణ అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. ఇప్పుడు అన్ని రంగాల్లో సైన్స్, టెక్నాలజీ బాగా డెవలప్ అయ్యిందన్నారు. ఒకప్పుడు ప్రతీ పని మనమే చేసుకోవలిసి వచ్చేదని.. కానీ ఇప్పుడు మన మీద భారం తగ్గి మన పనులను యంత్రాలతో చేసుకునే స్థాయికి సైన్స్ అభివృద్ధి అయ్యిందన్నారు. ఇలాంటి పోటీలలో పాల్గొనేందుకు పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలన్నారు మూఢ నమ్మకాలను ప్రారదోలి సైన్స్ మీద అవగాహన కలిగించేలా కార్యక్రమాలను చేపట్టే జన విజ్ఞాన వేదిక టీం ను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. 12 మండలాల నుంచి వివిధ కేటగిరిల్లో జిల్లా స్థాయికి వచ్చిన 37 టీం విద్యార్థులను కలెక్టర్ అభినందిస్తూ... రాష్ట్ర స్థాయిలో జిల్లాకి ప్రథమ బహుమతి వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక ప్రచురించిన జీవ పరిణామం పుస్తకాన్నీ కలెక్టర్, జన విజ్ఞాన వేదిక టీం సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఈవో రమేష్, నిట్ ప్రొఫెసర్ కాశినాథ్, ఏకశిల బీఈడీ కాలేజ్ ప్రిన్సిపాల్ మర్రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి రవీందర్, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రెసిడెంట్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలి

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జిల్లాలోని పాలకుర్తి మండలంలోని అయ్యంగారిపల్లె, ముత్తారం గ్రామ పంచాయతీల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రిజ్వాన్ బాషా గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, ధాన్యం కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేసి, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా? రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ పరిశీలిస్తున్నారా? సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారా? అలాగే కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం కుప్పల గురించి వివరాలు అడిగారు. ఈ క్రమంలో వారు స్పందిస్తూ.. ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేస్తున్నామని, కేంద్రంలో



రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని కూడా ప్రతిరోజూ పరిశీలించి, కావాల్సిన తేమ శాతానికి రాగానే కాంటా పూర్తిచేసి మిల్లులకు తరలిస్తున్నామని కేంద్ర నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు ఉన్నారు.





## సోమేశ్వరాలయంలో జడ్జి పూజలు

**పాలకుర్తి , మన చౌరాస్తా :** పాలకుర్తి మండల కేంద్రంలోని అత్యంత మహిమాన్వితమైన పుణ్యక్షేత్రం శ్రీచండికా సహిత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, మహబూబాబాద్ ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి రవీందర్ శర్మ దంపతులు గురువారం పూజలు చేశారు. కార్తీక మాసం కావడంతో పంచామృతాలతో అభిషేకలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ సూపరింటెండెంట్ వెంకటయ్య, అర్చకులు డీవీఆర్ శర్మ , అనిల్, నాగరాజు, ఎస్ఐ లింగారెడ్డి పాల్గొన్నారు.



## బీసీ రాజ్యాధికారం సాధిస్తాం

- టీఆర్‌సీవీ రాష్ట్ర అధ్యక్షుడు నర్రి స్వామి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** జ్యోతిబా పూలే ఆశయాలతో బీసీ రాజ్యాధికారం సాధిస్తామని టీఆర్‌సీవీ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది నర్రి స్వామి అన్నారు. తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ సామాజిక చైతన్యత గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మజ్జిగ కృష్ణ కురుమ అధ్యక్షతన జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి స్వామి కురుమ పాల్గొన్నారు. ముందుగా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే అణగారిన వర్గాల అభివృద్ధికి, మహిళా విద్యా వ్యాప్తికి, వితంతు వివాహాలను ప్రోత్సహించడానికి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారమే ప్రధానంగా ఉండాలన్నటువంటి తెలియజేసిన గొప్ప నవయుగ వైతాళికుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర మహిళా నాయకులు రాజేశ్వరి, నక్క రాజు, అనిమల్ల శ్రీరామ్, ముశం చంద్రశేఖర్, మనోన్ , సంకోజు మనురత్నం, లక్ష్మణాచారి, విజయ్ కుమార్, అండాలు, ప్రశాంత్, ఈశ్వర చారి, నాగభూషణం పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



**కన్నాయిగూడెం, మన చౌరాస్తా :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయి గూడెం గ్రామంలో అయ్యప్ప స్వాములు పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప స్వామి కల్వచర్ల ప్రకాశ్ ఇంటి వద్ద గురువారం పడిపూజ ఏర్పాటు చేయగా మంగపేట, కన్నాయిగూడెం గురుస్వాముల ఆధ్వర్యంలో పూజ, భజన కార్యక్రమాలు నిర్వహించారు. పడిపూజ కార్యక్రమం ఆద్యంతం భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగింది. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# వాళ్లకు పిచ్చికుక్క కర్చినట్టు ఉంది

- అందుకే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నరు
- హరీశ్‌రావు, కేటీఆర్‌పై కడియం ఫైర్

**జనగామ, మన చౌరాస్తా :** బీఆర్ఎస్ లీడర్లు, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌కు పిచ్చికుక్క కరిచినట్ట అందుకు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారంటూ మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్ అయ్యారు. గురువారం జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి కడియం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతులకు ధాన్యం కొనుగోలులో బోనస్ ఇస్తామంటే హరీశ్‌రావు అంత బోగస్ అంటున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలు ప్రభుత్వానికి సలహా సూచనలు ఇవ్వాలి కానీ విమర్శలు చేయకూడదన్నారు. అధికారులపై దాడులు చేయించేందుకు రైతులను ఉసిగొలుపుతున్నారని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ దే అన్నారు. బీఆర్ఎస్ హయాంలో విద్యావ్యవస్థను నాశనం చేశారని, కేటీఆర్, హరీశ్‌రావు వేల కోట్ల ఎకరాల భూముల్లో కొల్లగొట్టారన్నారు. నీతి నిజాయితీ అనే పదాలు బీఆర్ఎస్ పార్టీ చరిత్రలో లేవన్నారు. ఆ పార్టీ చేసిన విధ్వంసం, అవినీతి, అక్రమాలకు అడ్డూఅదుపులేదని, అందుకే వారి పాపాలు పండి ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. కేటీఆర్‌కు రెండు భయాలు పట్టాయని, హరీశ్‌రావు తన కంటే ఎక్కడ ముందుకు వెళ్తాడోనని, పార్టీని ఎక్కడ హస్తగతం చేసుకుంటాడనని, రెండోది అవినీతి సొమ్ము దోచుకున్నాడు కాబట్టి జైలుకు ఎప్పుడు పోతానని భయపడుతున్నాడని శ్రీహరి అన్నారు. ఇక జనగామ ఎమ్మెల్యే రూ.10 లక్షల పనిచేసిన తాను ముక్కు నెలకు రాస్తానని కడియం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న విష ప్రచారాన్ని



తిప్పి కొట్టాలని కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ రియాజ్, డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బాధ్యతలు స్వీకరిరంచిన మారుజోడు**

జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియమితులైన మారుజోడు రాంబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. పట్టణంలోని వీవర్స్ కాలనీలో ఉన్న జిల్లా గ్రంథాయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో రాంబాబు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం

**చేర్యాల, మన చౌరాస్తా :** విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న సంస్థ ఏఐఎస్ఎఫ్ అని ఆ సంఘం సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్ అన్నారు. చేర్యాల మండల కేంద్రంలో గౌతమి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో చేర్యాల మండల సమితి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నరేష్ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సంస్థ విద్యార్థి ఉద్యమంలో ముందుంటుందని, దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనవి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం నిర్వీర్యమైందని గత ప్రభుత్వాలు ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందిందని వేలకోట్ల రూపాయల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నాయని విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, గురుకులాలలో హాస్టల్స్ సక్రమంగా లేవని విద్యార్థులు తినే ఆహారం కలుషితమయుతున్నాయని అనేకమంది విద్యార్థులు అస్వస్థకు గురికాగా పదుల సంఖ్యలో విద్యార్థులు మరణించగా ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఏఐ ఎస్ఎఫ్



విద్యార్థులందరినీ ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా చేర్యాల నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులుఆకుల శిరీష,జిల్లా కౌన్సిల్ సభ్యులు యాసీన్, ఎద్దు కార్తిక్, ఇప్పకాల మౌనిక, పుల్లని అఖిల, కొడకండ్ల అనూష, సుమన్, స్వర్గం ప్రణయ్, సాయి, ఉప్పరపల్లి పూజ, తేలు వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.



# సీపీఎంలో పలువురి చేరిక

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామం పుల్లగూడలో సీపీఎం పార్టీ నిరంతర ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలకు ఆకర్షితులై 20 కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ పుల్లగూడ నూతన కార్యదర్శిగా ఎన్నికైన మేడమైన సిద్ధిమల్లు పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలు ఉద్యమాలు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రజా పోరాటాలకు ఆకర్షితులై పుల్లగూడ గ్రామానికి చెందిన 20 కుటుంబాలు పార్టీలో చేరాయన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు రాములు, శాఖ కార్యదర్శి బడంగల్ బలరాములు, జంగా పోశయ్య, ముచ్చనపల్లి కుమార్, తాడూరి వెంకటమ్మ, పొన్నాల రాజమ్మ, బండి పాపమ్మ, మాచర్ల జయమ్మ, కుమ్మరి గుండమ్మ, దానమైన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి క్రీడల్లో మెరిసిన మైనార్టీ విద్యార్థులు

జనగామ టౌన్, మన చౌరాస్తా : తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో ఇటీవల నిర్వహించిన అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో జనగామ జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. కళాశాలకు చెందిన ఎ.వీరారెడ్డి కాంస్య పథకం సాధించగా , మమ్మద్ యునిస్ రజిత పథకాన్నికైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి.రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్‌బాబు, కోఆర్డినేటర్ ఐ.వీరస్వామి, పీడీ రాజు, వార్డెన్ సల్మాన్ అధ్యాపక బృందం విద్యార్థలను అభినందించారు.

# ప్రజా సంకల్ప దీక్షను జయప్రదం చేయండి

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండలంలోని కడవేర్గు, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో జేఏసీ నాయకులు చేర్యాల రెవిన్యూ డివిజన్ ప్రకటించాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఆరుట్ల వినీత్ మాట్లాడుతూ ఈ నెల 30న చేర్యాల అంబేద్కర్ సర్కిల్ వద్ద ప్రజా సంకల్ప దీక్షను విజయవంతం చేయాలని, రెండు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని అవిచ్ఛిన్నంగా విభజించి పాలించిందని, ఈ ప్రాంత ఐక్యతను కోరుతూ చేపట్టే దీక్షను జయప్రదం చేయాలన్నారు.

# Varsha Digitals

మీ పుట్టిన రోజు, పెళ్లిరోజుల శుభాకాంక్షలు.. నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డ్స్ మరియు క్యాలెండర్లను ఆకర్శనీయంగా డిజైనింగ్ చేయబడును.. వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

**8555 800 812**

**9676 400 812**

